

ఆర్అండ్ బీలో ఏఈఈలుగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శిక్షణ అనంతరం న్యాక్‌లో నియామక పత్రాలు అందిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

# అంకితభావంతో పనిచేయాలి

- కొత్త ఏఈఈలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఉద్బోధ
- నియామక పత్రాల అందజేత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చేపట్టిన పనిని అంకితభావంతో త్వరగా పూర్తి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. జాతీయ నిర్మాణ అకాడమీ (న్యాక్)లో సోమవారం జరిగిన కార్యక్రమంలో కొత్తగా ఉద్యోగాలు పొందిన ఆర్ అండ్‌బీ ఏఈఈలకు శిక్షణ, నియామక పత్రాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పై పైఅధికారుల మన్ననలను పొందాలని ఏఈఈలకు చెప్పారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సీలు గణపతిరెడ్డి, రవీందర్‌రావు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

namasthetelangaana.com
నమస్తే తెలంగాణ
Tue, 30 August 2016
epaper.namasthetelangaana.com/c/12831804